ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
శుక్రవారం 09-05-2025 పేజీలు : 9

## ధాన్యం కొనుగోళ్లలో
# సర్కారు విఫలం

- తొందరగా ధాన్యం కొనుగోలు చేయకపోతే
- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేస్తాం..
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

2 లో..






# కొనుగోళ్లలో జాప్యం...

- పేరుకుపోతున్న ధాన్యం... - పట్టించుకోని అధికారులు
- ధాన్యం తరలింపులోనూ లారీల కొరత
- వాతావరణ మార్పులతో అన్నదాతల ఆందోళన

పాలకుర్తి, మే 8: ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీల కొరత రైతులను బాధిస్తోంది. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై నెల రోజులు దాటినప్పటికీ నేటికి ఆశించిన మేరకు కొనుగోలు, రవాణా సక్రమంగా కొనసాగడం లేదు. కేంద్రాల నిర్వాహ కులు అధికారులకు, మిల్లర్లకు ఇక్కడి పరిస్థితిని ఫోన్‌లో తెలిపినా ఎలాం టి స్పందన రావడం లేదు. మండలంలోని 11 ఐకేపి కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం ధాన్యం బుధవారం నాటికి 4105.20 క్వింటాళ్లు, అలాగే దొడ్డు రకం 3869.40 క్వింటాళ్లు కొనుగోలు చేశారు. అయినప్పటికీ మిల్లులకు ధాన్యం రవాణా లేకపోవడంతో ఎక్కడికక్కడే ధాన్యం నిల్వలు పేరుకుపో యాయి. అలాగే మరో 20 వేల క్వింటాళ్ల వరకు తూకం వేసినవి, వేయ నివి అలాగే ఉన్నాయి. మండల వ్యాప్తంగా వెయ్యి లారీలైతే గాని ధాన్యం మిల్లులకు చేరుకునే పరిస్థితి లేదు. సొసైటీ కొనుగోలు కేంద్రాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. కేంద్రాల్లో లారీలు, హమాలీల కొరత తీవ్రంగా ఉండడంతో ధాన్యం బస్తాల లోడింగ్ చేయడంలో తీవ్రమైన జాప్యం జరుగుతోంది. ఐదు రోజుల క్రితం తూకం పూర్తయి లోడింగ్ కోసం వేచి ఉన్న బస్తాలు అలాగే మిగిలిపోయాయి. వాతావరణ మార్పు లతో వర్షాల భయం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. ఒక పక్క కేంద్రాల్లో పోసిన ధాన్యం తూకం వేయక, మరోపక్క వ్యవసాయ పనులకు రైతులు వెళ్ల లేక సతమతమయ్యే పరిస్థితి నెలకొంది. ఉన్నతాధికారులు స్పందించి ధాన్యం తూకం పూర్తి చేయించి, లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

## మందుపాతర పేలి
## ముగ్గురు జవాన్ల మృతి

**ములుగు:** మావోయిస్టులు మరోసారి రెచ్చిపోయారు. జవాన్లు కూంబింగ్ చేస్తుండగా మావోలు అమర్చిన మదుపాతర పేలి ముగ్గురు జవాన్లు మృతిచెందారు. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. ఈ విషాద ఘటన ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలంలో గల వీరభద్రవరం తడపాల గుట్టలపై జరిగింది. అయితే ఈఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వివరాల్లోకి వెళ్తే.. ములుగు జిల్లాలో ఇవాళ (గురువారం) ఉదయం గ్రేహౌండ్స్ జవాన్లు కూంబింగ్ చేస్తున్నారు. ఈ సమయంలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ పేలింది. దీంతో ముగ్గురు గ్రేహౌండ్స్ జవాన్లు మృతిచెందారు. వీరు తెలంగాణ గ్రేహౌండ్స్‌కు చెందిన పోలీసులుగా తెలుస్తోంది.

## 10 ఏళ్లలో 200 ఇండ్లు కట్టని
# వారు కూడా మాట్లాడడమేనా

- మండలంలో ఘనంగా
- మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు
- సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు
- పండ్లు పంపిణీ చేసిన
- కొత్తకొండ కాంగ్రెస్ నాయకులు
- వీరన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు
- నిర్వహించిన మంత్రి పొన్నం

7 లో..



## పుష్కరాల భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఐజి చంద్రశేఖర్ రెడ్డి, ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 8 (ప్రజా జ్యోతి):** ఈ నెల 15 నుంచి 26 వ తేదీ వరకు 12 రోజుల పాటు జరిగే కాళేశ్వరం సరస్వతీపుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు మల్టీ జోన్ ఐజీ ఎస్ చంద్ర శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి కాళేశ్వరంలో దేవాలయ పరిసర ప్రాంతాలు,పార్కింగ్ ఏరియాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, భక్తుల క్యూ లైన్ లు, పుష్కర ఘాట్ల వద్ద భద్రతా చర్యలను ఐజి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున తెలంగాణతో పాటు, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్ గడ్ నుంచి భక్తులు హాజరువుతారని, భక్తులకు ఇబ్బందుకు కలగకుండా పకడ్బంది చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అంతకు ముందు కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న ఐజి కి దేవాలయ అధికారులు, అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం, భూపాలపల్లి, డీఎస్పీలు రామ్ మోహన్ రెడ్డి, సంపత్ రావు, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మహాదేవ్ పూర్ సీఐ రాంచందర్ రావు, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి



**రాయపర్తి,మే8, ప్రజా జ్యోతి:**రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొనీ వధూవరులను ఆశీర్వదించిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి.గురువారం రాయపర్తి మరియు తొర్రూరు మండలాల్లో పలు వివాహ మహోత్సవవేడుకల్లో స్థానిక నాయకులు, కార్యకర్తల ఆహ్వానంపై వారు ఈ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.మొదటగా రాయపర్తి మండలంలోని సూర్య తండాలో జరిగిన వివాహ వేడుకకు హాజరైన ఝాన్సి రాజేందర్ రెడ్డి గ్రామస్తులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇలాంటి వేడుకలు మన సంస్కృతిని, కుటుంబ సంప్రదాయాలను నిలబెట్టే పుణ్యకార్యాలు. సమాజాన్ని ఐక్యంగా ఉంచడంలో ఇవి కీలకపాత్ర పోషిస్తాయి, అని అన్నారు.తరువాత, తొర్రూరు మండలంలోని రెడ్డి గార్డెన్‌లో, రాయపర్తి మండలం ఊకల్ గ్రామానికి చెందిన యువ నాయకుడు సురేష్ వివాహ వేడుకలో పాల్గొన్న వారు, అతని కుటుంబాన్ని అభినందిస్తూ, యువత ప్రజాసేవ రంగంలో మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు.అనంతరం, మాటేడు గ్రామానికి చెందిన గారే బిక్షం–శిరీషా ల వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న వారు, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి వేడుకల్లో భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వివాహం ఒక జీవిత ప్రయాణం. పరస్పర నమ్మకం, ప్రేమ, గౌరవంతో ఈ బంధం నిలవాలని నా ఆశీస్సులు, అని తెలిపారు.ఈ వివాహ వేడుకల్లో పాల్గొన్న వారిని స్థానిక ప్రజలు ఆత్మీయంగా ఆహ్వానించారు. వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయకు,యువకులు, యువజన సంఘాలు వారికి మద్దతు ప్రకటించారు. వారి హాజరు ద్వారా ఈ కార్యక్రమాలకు ప్రత్యేక ఉత్సాహం నెలకొందని తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లలో సర్కారు విఫలం

**- తొందరగా ధాన్యం కొనుగోలు చేయకపోతే**

**- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేస్తాం..**

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**పర్వతగిరి, మే 08,( ప్రజాజ్యోతి ):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలనీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో తన ఇంటి ఆవరణలో గురువారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు అధ్యక్షతన మండల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కష్ట పడిన ప్రతి కార్యకర్తలకు తగిన గుర్తుంపు ఉంటుందన్నారు. కార్యకర్తల కష్ట సుఖల్లో పలుపంచుకుంటూ నిత్యం అందుబాటులో ఉంటానన్నారు. కార్యకర్తలు కష్ట పడి పని చేయాలని కోరారు. నేడు రాష్ట్రంలో రైతుల పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు ఉందన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనేదికులేక రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. హైదరాబాద్‌లో కూర్చొని అందాల పోటీలపై రేవంత్‌రెడ్డి సమీక్షలు చేస్తున్నాడని, అన్నదాతల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అప్పులు పుట్టడం లేదని మాట్లాడటం అంటే సీఎంగా ఫెయిల్ అయ్యారనే అర్థమన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం గన్నీ బ్యాగులు ఇచ్చే పరిస్థితిలో లేదన్నారు.రేవంత్‌రెడ్డి చిల్లర మాటలు తగ్గించి ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించి సమస్యలు పరిష్కరించాలన్నారు. బీఆర్ఎస్ పదేండ్లలో కరోనా వచ్చినా, నోట్ల రద్దు అయినా ఏరోజు కూడా రైతులకు రైతుబంధు ఆపలేదన్నారు. ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిందన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు ధాన్యం కొనుగోలులో ఎన్నడూ ఇంత ఆలస్యం జరగలేదని, కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం రైతుల నుంచి తరుగు పేరుతో 5కేజీల ధాన్యం కట్ చేస్తుందని మండిపడ్డారు. ఈ సమావేశంలో పర్వతగిరి మండల ఇంచార్జి చింతల యాదగిరి మాజీ కార్పొరేటర్, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, పర్వతగిరి సొసైటీ అధ్యక్షులు మనోజ్ కుమార్, చింతపట్ల సోమేశ్వర్ రావు మాజీ జిల్లా రైతు బంధు సమితి సభ్యులు, చిన్నపాక శ్రీనివాస్ మాజీ రైతు బంధు మండల అధ్యక్షులు, మాడుగుల రాజు మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచులు ఏర్పుల శ్రీనివాస్,గటిక కొల్లూరు వెంకటేశ్వర్లు,మహేష్, చింతల శ్రీనివాస్, దర్శోజు దేవేందర్, మట్టపెల్లి మాధవరావు, డబ్బేట యాలాద్రి, నరేష్, జంగిలి బాబు, మసాని వెంకట్ మహిళ అధ్యక్షురాలు బరిగేలా విజయ తదితరులు పాలుగోన్నారు.

## ఉద్యమకారుల ఫోరం దక్షిణ తెలంగాణ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయండి

**-ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి ఆయుభోద్దీన్**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 8 (ప్రజా జ్యోతి):** ఉద్యమకారుల ఫోరం దక్షిణ తెలంగాణ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి ఆయుభోద్దీన్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈనెల 10వ తేదిన హనుమకొండలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేస్తున్న ఉద్యమకారుల ఫోరం దక్షిణ తెలంగాణ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలనీ కోరారు. ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ నందగిరి రజినీకాంత్ పిలుపుమేరకు ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ రావు మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డితో పాటు రాష్ట్ర కార్యవర్గం ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా సంఘాల నాయకులు తోపాటు వివిధ పార్టీల నాయకులు మద్దతు తెలిపి తెలంగాణ ఉద్యమ పోరాటంలో పాల్గొన్న ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రకారం ఉద్యమకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించుటకు తమ వంతు కృషి చేయాలని తెలిపారు. ఉద్యమకారులందరు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న.."సంగెం యూనియన్ బ్యాంక్ మేనేజర్"

**-అభినందనలు తెలిపిన బ్యాంకు సిబ్బంది స్వయం సహాయక సంఘాలు గ్రామ మండల జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు**




**సంగెం,మే08(ప్రజాజ్యోతి):** జ్యోతిరావు పూలే ప్రజాభవన్(ప్రగతి భవన్)హైదరాబాద్‌లో గురువారం రోజున పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క,సెర్ప్ సీఈవో దివ్యదేవ రాజన్,చేతుల మీదుగా సంగెం మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ మేనేజర్ యాకర అనిల్ ఉత్తమ రాష్ట్ర స్థాయి అవార్డు ప్రదానం చేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మహిళా సంఘాల్లో కోటి మంది సభ్యులను చేర్చి,అందరినీ కోటీశ్వరులుగా చేసే లక్ష్యంగా పనిచేస్తున్నారు.రాష్ట్రస్థాయిలో స్వయం సహాయక సంఘాలకు సభ్యులకు పెద్ద మొత్తంలోని ఇచ్చిన కృషి చేసినందుకు గాను వీరికి రాష్ట్రస్థాయి అవార్డు అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి బ్యాంకర్లు,పిఆర్ ఆర్ డి కార్యదర్శి లోకేష్ కుమార్,సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్,సెర్ప్ బ్యాంకు లింకేజీ డైరెక్టర్ నర్సింహారెడ్డి,స్త్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి,వరంగల్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కౌసల్యాదేవి,ఏపిడి రేణుకాదేవి,డిపిఎం అనిత,డిపిఎం వీరమల్లు,ఏపియం కిషన్,సీసీలు,వివోఏలు,బ్యాంకు సిబ్బంది,స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు,గ్రామసంఘం,మండల సమాఖ్యలు,జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు,అభినందనలు తెలిపారు.

# హమాలీ యూనియన్ కార్మికులకు టీ షర్ట్స్ పంపిణీ

**- ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి, మే 8, ప్రజా జ్యోతి:**
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారంరాయపర్తి మండలం మొరిపిరాల గ్రామంలోస్థానిక హమాలీ యూనియన్ కార్మికులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 మందికి టీ షర్ట్స్ లను పంపిణీ చేసినఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీ కార్మికుల కోరిక మేరకుఈ టీ షర్ట్స్ లను వారికీ అంద చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ అనిరెడ్డి యాకుబ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు చేగురి మల్లేష్ పార్టీ ముఖ్య నాయకులు బొమ్మెర మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి సభను విజయవంతం చేయాలి

**- కామ్రేడ్ ఓంకార్ శత జయంతి పోస్టర్ ఆవిష్కరణ.. - పేదల పెన్నిధి కామ్రేడ్ ఓంకార్**
**- కామ్రేడ్ ఓంకార్ శత జయంతి సభను విజయవంతం చేయాలి**
**- ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సభ్యులు గుగులోత్ అరుణ్ నాయక్**



**రాయపర్తి, మే 8,ప్రజా జ్యోతి:**
తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ శాసనసభ్యులు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి సభ పోస్టర్ ను రాయపర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో లో గురువారం ఏం సి.పీ ఐ (యు )జిల్లా కమిటీ సభ్యులు అరుణ్ నాయక్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా మచ్చా పూర్ వద్ద ఆసియా ఖండంలో అతి పెద్ద స్మారక స్తూపం మే 12 వ తేదీన సాయంత్రం 4 గం లకు అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి ప్రారంభ సభ ను ప్రజలు , ప్రజా తంత్ర వాదులు, మేదావులు, కవులు, కళాకారులు, విద్యార్థి,యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం పిలుపునిచ్చారు. వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు పీడిత ప్రజల ప్రియతమ నేత అసెంబ్లీ టైగర్ ఎంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ భూస్వామ్య దోపిడీ విధానాలపై అనేక పోరాటాలు చేసిన విప్లవ యో ధుడు ఓంకార్ అని అన్నారు.లక్షలాది ఎకరాల భూములను పంచి పేద ప్రజల నివాస స్థలాలను నిర్మాణం చేసిన ఏకైక కమ్యూనిస్టు యోధుడు నర్సంపేట నుంచి ఐదుసార్లు ఏకధాటిగా ఎమ్మెల్యేగా గెలుపొందిన పేదల పెన్నిధి ఓంకార్ నేటి తరానికి ఆదర్శప్రాయుడు అన్నారు. మహనీయుడు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి సభను పీడిత తాడిత ప్రజలు కవులు కళాకారులు మేధావులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ కోటియా నాయక్, గుగులోతు రాములు, గణేష్, వీరన్న నాయక్, కృపాకర్ తదితరుల నాయకులు పాల్గొన్నారు.

# పివైఎల్ ఆధ్వర్యంలో ఘనంగాఅల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి

**- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కాగర్ వెంటనే ఆపాలి - పివైఎల్ మండలప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్**



**కొత్తగూడ మే 8 ప్రజాజ్యోతి:**
బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడ లాడించిన మన్యం పోరాట వీరుడు అల్లూరి సీతారామరాజు101వ వర్ధంతి సందర్భంగా కొత్తగూడ మండలం లాడాయిగడ్డ గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం (పి వై ల్) మండల అధ్యక్షుడు ఈసం రామస్వామి అధ్యక్షతన సభ నిర్వహించి క్రొవొత్తుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ కొత్తగూడ మండలం ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్ (రాయుడు)ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడ లాడించి మన్యం ప్రాంతంలో ఆదివాసి గిరిజన పేద ప్రజల విముక్తి కోసం రాజీలేని పోరాటం చేసిన గిరిజన పోరాట యోధుడు కామ్రేడ్ అల్లూరి సీతారామరాజు అని వారు అన్నారు. ఆ పోరాటాల ద్వారానే ఆదివాసి ప్రజలకు అనేక హక్కులను సాధించుకున్నారని వాటిని నేటి పాలకులు బీజేపీ కేంద్ర ప్రభుత్వం గిరిజన రాష్ట్రపతిని నియమిచ్చి ఆమె తోనే విప్లవ సాయుధ పోరాటాల ద్వారా సాధించుకున్న ఆదివాసి గిరిజన హక్కులను తూట్లు పొడుస్తూ నీరు గారుస్తున్నాయని అన్నారు. అందులో భాగంగానే జీవో నెంబర్ 3 ని రద్దు చేశారని. పిసా, 1/70 యాక్టు తదితర చట్టాలను లెక్కచేయకుండా ఆదివాసి జీవిస్తున్న ఐదవ, ఆరవ షెడ్యూల్ ప్రాంతాలలో వారికి సంబంధం లేకుండా కేంద్ర బలగాలను దింపి ఆపరేషన్ కగారు పేరుతో అమాయక ఆదివాసి ప్రజలను వారి జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కపట నీతిని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని వారు అన్నారు. అదే కామ్రేడ్ అల్లూరి సీతారామరాజుకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో భూక్య శంకర్, పసునూరి రాజమల్లు, గట్టి సురేందర్, గుగ్గిళ్ళ వెంకన్న, భూక్య పూర్ణ చందర్, జాప్లు, పిట్టల దేవేందర్, బిచ్చు, రవి, వెంకన్న, రామ్ సింగ్, నరేష్, శ్రీను, రవీందర్, తదితర విద్యార్థి యువకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం



**స్టేషన్ ఘనపూర్, మే 08 గురువారం ( ప్రజాజ్యోతి) :-**
స్టేషన్ ఘనపూర్ మండలం పాంనూర్ గ్రామంలో శ్రీ రుక్మిణి దేవి సత్యభామ పాండురంగనాథ స్వామి కళ్యాణోత్సవం జరిగింది. మూడు రోజుల నుండి ఉత్సవాలు జరుగుతున్నాయి .6వ తేదిన రాత్రి 8 గంటలకు తోళ్ళక్యం ప్రారంభించారు. 7వ తేది దశమి నాడు ఉదయం 9 గంటలకు ప్రభంద సేవాకాలం, తీర్థప్రసాద గోష్టి జరిగింది.8వ తేదిన ఏకాదశి ఉదయం 9 గంటలకు ఉత్సవ మూర్తుల ఎదురుకోళ్ళు, మధ్యాహ్నం 12 గంటలకు రుక్మిణి సత్యభామ పాండు రంగనాథస్వామి వారి కళ్యాణోత్సవం జరిగింది. సాయంత్రం 6 గంటలకు గ్రామ వీధుల్లో ఉత్సవ మూర్తులకు ముత్యాల పల్లకిలో ఊరేగింపు జరుగుతుంది. ఈ కళ్యాణ వేడుకలు పురోహితులు ఆరుట్ల సింగాచార్యులు, శేషాచార్యుల చేతుల మీదుగాఅంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీ పాండు రంగనాథస్వామి ఆలయ చైర్మన్ బత్తిని రవి, వైస్ చైర్మన్ సముద్రాల సారంగం,ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి బుచ్చయ్య,కార్యదర్శి గట్టు బాబు,కోశాధికారి గట్టు యాదగిరి ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి.శ్రీ పాండురంగనాథస్వామి రుక్మిణి సత్యభామ కళ్యాణానికి పట్టు వస్త్రాలు, పుస్తెమట్టెలు భక్తులు అందజేశారు.అంగరంగ వైభవంగా జరిగిన ఈ కళ్యాణ వేడుకలలో చిన్నారులు నృత్యంతో భక్తులను అలరించారు.శ్రీ రుక్మిణి సత్యభామ పాండురంగనాథస్వామి కళ్యాణాన్ని చూడడానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కళ్యాణ వేడుకల అనంతరం వెంకటకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు అన్నదానం చేశారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ఇనుగాల యుగేందర్ రెడ్డి, మాదిరెడ్డి కరుణాకర్ రెడ్డి, తాళ్ళపల్లి బాబు, గట్టు నవీన్, బత్తిని బుచ్చయ్య,బత్తిని శ్రీనివాస్, భాషబోయిన సర్దార్, వంగ సారయ్య, బత్తిని రమేష్, బంద రాజేందర్, మేర వెంకటయ్య, కోతి వేణు, ఎలేందర్ రెడ్డి, కేశోజు భద్రయ్య, బత్తిని నర్సయ్య, శ్రీధర్,హనుమాన్ భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భూభారతి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**వర్ధన్నపేట,మే8(ప్రజా జ్యోతి):**
వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో జరిగిన భూభారతి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సదా బైనామా , పెండింగ్ లో ఉన్న భూములు పట్టాదారు పాస్ పుస్తకాలు రాకుండా ఇబ్బంది పడుతున్న రైతులకు అండగా ఉంటామని నాయకులు అన్నారు. దరఖాస్తుదారులకు ఈనెల 20 వరకు గడువు ఉంటుంది. ప్రజలు ఎవరు ఆందోళన పడవద్దు మండల ఎమ్మార్వో కార్యాలయంలో దరఖాస్తు చేసుకునే విధంగా ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, ఇందిరమ్మ కమిటీ నెంబర్ గడ్డం సమ్మయ్య, గుంటి కుమారస్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# టేకుమట్ల కమల దళపతిగా గుర్రపు నాగరాజు గౌడ్

**-పార్టీలో క్రమశిక్షణ కలిగిన యువ నేతగా గుర్తింపు-అధిష్టానం ఆదేశాలతో నియామకపు ఉత్తర్వులు**

**టేకుమట్ల మే 08 ప్రజాజ్యోతి న్యూస్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కమల దళపతిగా అంకుషాపూర్ గ్రామానికి చెందిన గుర్రపు నాగరాజు గౌడ్ నియమితులయ్యారు. ఏప్రిల్ 3,1993న మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన గుర్రపు లక్ష్మి–కీ:శే: రాయకొమురు దంపతులకు మొదటి సంతానంగా జన్మించిన గుర్రపు నాగరాజు గౌడ్ ఇంటర్మీడియట్ వరకు విద్యనభ్యసించాడు. గత 8 సంవత్సరాల క్రితం దేశభక్తి భావాలు కలిగిన భారతీయ జనతా పార్టీ పట్ల ఆకర్షితుడై..బిజెపి నాయకులు కాసర్ల అరవింద్ రెడ్డి, దుగ్యాల రాంచందర్ రావు నాయకత్వంలో బిజెపిలో చేరాడు. క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ..పార్టీ పెద్దల మనసును గెలుచుకున్నాడు.పార్టీ ఇచ్చే కార్యక్రమాలతో పాటు..ప్రజా సమస్యలపై గళమెత్తడం ఆయన నైజం.పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే ఆయన..పార్టీ పటిష్టత కోసం నిరంతరం పనిచేస్తుండేవాడు. అలాగే ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ..మండలంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుని..మంచి నాయకునిగా ఎదిగి..ప్రజల హృదయాలను గెలుచుకున్నాడు.ఈ క్రమంలో పార్టీ నాయకత్వం ఆయనకు బిజెపి బూత్ కమిటీ కన్వీనర్ గా,బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా అవకాశం ఇచ్చింది.ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ..ఆయనకు ఇష్టమైన రాజకీయ నేత అయిన ప్రధాని నరేంద్రమోడీ ఆశయ సాధనకు తన వంతు కృషి చేస్తానని,అఖండ భారత్ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రతిష్టను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి మండలంలో కాషాయ జెండాను రెపరెపలాడేలా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా భాజపా నాయకత్వానికి హామీనిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడారు.తనపై నమ్మకంతో తనకు ఈ బృహత్తరమైన బాధ్యతలను అప్పగించేందుకు కృషి చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు..కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి, నాగపూరి రాజమౌళి గౌడ్,జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిశిధర్ రెడ్డి,వెన్నంపల్లి పాపయ్య,కన్నం యుగదీశ్వర్,దొంగల రాజేందర్ మరియు జిల్లా మండల నాయకులకు నాగరాజు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.



# దొబ్బల్ పాడ్ మోడల్ స్కూల్ భవనం నిర్మాణం మోక్షం ఎప్పుడు

**- బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్**

**మహాముత్తారం,మే 8. ప్రజాజ్యోతి:** గత కొన్ని సంవత్సరాలనుండి మహాముత్తారం మండలంలోని దొబ్బల్ పాడ్ మోడల్ స్కూల్ తరగతి గదులు మరియు విద్యార్థుల వసతి గృహ నిర్మాణానికి మోక్షం ఎప్పుడు కలుగుతుందని బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ ప్రశ్నించారు.ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలకు పూర్తిగా అధికారులు మరియు ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే అంత తక్కువ ఉత్తీర్ణత శాతం వచ్చిందని తెలిపారు.8 తరగతుల గదులు నిర్మాణం కొరత వల్ల పాఠశాలలో విద్యను అభ్యసించడంలో విద్యార్థులు ఇబ్బంది పడ్డారని అన్నారు.అలాగే వసతి గృహం లేకపోవడం వల్ల విద్యార్థినులు ప్రతి రోజు ఇంటికి వెళ్లి రావడం కష్టాలు పడుతూ విద్య మీద శ్రద్ధ చూపలేక పోయారని వాపోయారు.మన ఎమ్మెల్యే మంత్రి అయి 2 సంవత్సరాలు దగ్గరికి వస్తున్న ఇప్పటి వరకు ఈ భవన నిర్మాణం ఊసే లేదా??అని ప్రశ్నించారు. ఇప్పటికి అయినా ఈ ప్రభుత్వం పిల్లల చదువు, భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ఈ భవన నిర్మాణం



వేసవి సెలవులు పూర్తి అయిపోయే లోపు పూర్తి చేయాలనీ లేకపోతే మహాముత్తారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మంచి విద్యా వ్యవస్థ కోసం ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు సిల్వరాజ్, మహేష్, వంశీ, నితిన్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# తలసీమియా బాధితులకు బాసటగా రెడ్ క్రాస్

**రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్.**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 08, ప్రజా జ్యోతి:** ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం మరియు అంతర్జాతీయ తలసీమియా దినోత్సవం గురువారం రోజున హైదరాబాద్ రాజభవన్ సంస్కృతి కమ్యూనిటీ హాల్ లో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ %డ% రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు జిష్ణు దేవ్ వర్మ పాల్గొని రెడ్ క్రాస్ ఫౌండర్ "జీన్ హెన్రీ డ్యూనాంట్" చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం బ్లడ్ స్టీమ్ సెల్ డోనార్ అవర్నెస్ మరియు రిజిస్ట్రేషన్ కు సంబందించిన పోస్టర్ ను ఆవిష్కరించి, రాష్ట్రంలో తలసీమియా పిల్లల పరిస్థితులపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. గవర్నర్ మాట్లాడుతూ కాన్సర్ మరియు తలసీమియా బాధితులకు బాసటగా నిలిచి ఆదుకోవాలని పిలుపు నిచ్చారు.అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ అవార్డు ప్రదానోత్సవంలో హనుమకొండ రెడ్ క్రాస్ లోని తలసీమియా సెంటర్ కు సి ఎస్ ఆర్ ఫండ్ లో భాగంగా 11 లక్షల అరవై ఎనిమిది వేళా ఏడువందల నలబై రూపాయల విలువ గల పది అడ్వాన్స్ హాస్పిటల్ బెడ్స్ డొనేట్ చేసినందుకు గాను బన్ను ఆరోగ్యదా సేవ సొసైటీ ప్రతినిదులు వీరమళ్ళ కిరణ్ కుమారి, చంద్రజిత్ రెడ్డి, డా. వీరమళ్ళ చరంజిత్ రెడ్డి లకు రెడ్ క్రాస్ అవార్డు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ %డ% రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పిన్సిపల్ సెక్రటరీ మరియు తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ యం. దాన కిషోర్, హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ. వి. శ్రీనివాస్ రావు, వివిధ జిల్లాల నుంచి రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# నాన్ మైనారిటీ అడ్మిషన్లకు లక్కీడిప్ పూర్తి

**ములుగు, మే 08 (ప్రజాజ్యోతి)::** ములుగు మండలంలోని దేవగిరి పట్టణంలోని ములుగు మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం నాన్ మైనారిటీ విభాగంలో ఐదవ తరగతిలో అడ్మిషన్లకు లక్కీ డిప్ ప్రక్రియ పూర్తయింది. ములుగు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో అడ్మిషన్లకు లక్కీ డిప్ నిర్వహించడం జరిగింది. నాన్ మైనారిటీ కోటాలో 20 సీట్లకు గాను బీసీ కేటగిరీకి 10 సీట్లు ఎస్సీ కేటగిరీకి, 5 సీట్లు ఎస్టి కేటగిరీకి, 3 సీట్లు ఓసీ కేటగిరీకి, 2 సీట్లు లక్కీ డిప్ ద్వారా భర్తీ చేయడం జరిగినట్లు ప్రిన్సిపాల్ వై శ్రీలత తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన మైనారిటీ జిల్లా సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. మైనారిటీ గురుకులంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు ఉత్తమ విద్య అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీలత తో పాటు ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.




# బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ నాంసాని రమేష్

**టేకుమట్ల మే 08 ప్రజాజ్యోతి న్యూస్:** మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన నాంసాని రమేష్ ను బిజెపి భూపాలపల్లి జిల్లా కౌన్సిల్ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిజెపి జయశంకర్ జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిశిధర్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.నాంసాని రమేష్ దేశభక్తి భావాలు కలిగిన భారతీయ జనతాపార్టీ పట్ల ఆకర్షితుడై... బిజెపి పార్టీలో చేరాడు. క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ... పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవారు. గతంలో టేకుమట్ల మండలంలో రమేష్ బిజెపి పార్టీ బలోపేతం చేయడంతో ఆయన చేసిన సేవలను గుర్తించి నియమించినట్లు పేర్కొన్నారు.అనంతరం నూతన జిల్లా కౌన్సిల్ మెంబర్ రమేష్ మాట్లాడుతూ జిల్లాలో బిజెపిపార్టీ ప్రభుత్వ ప్రతిష్టను ప్రజల్లోకి విష్కృతంగా తీసుకెళ్లి జిల్లాలో కాషాయ జెండాను రెపరెపలాడే విదంగా కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర,జిల్లా,మండల నాయకులకు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.



# నూతన మున్సిపల్ కమీషనర్‌గా భాద్యతలు స్వీకరించిన భాస్కర్



**నర్సంపేట, ప్రజాజ్యోతి:** నర్సంపేట పట్టణ మున్సిపల్ కమిషనర్ గా కె, భాస్కర్ పదవి బాధ్యతలు స్వీకరించారు. గతనర్సంపేట పురపాలకసంఘం కమీషనర్ గా ఇసంపెల్లి జోనా, అడిషనల్ కమీషనర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ నుండి భాద్యతలు స్వీకరించినారు. నూతన కమిషనర్ భాస్కర్ ను కార్యాక్రమములో మున్సిపల్ సిబ్బంది శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి అధ్యక్షుడిగా బుర్ర వెంకటేష్ గౌడ్



**చిట్యాల( ప్రజా జ్యోతి ) మే 8:** బిజెపి మండల అధ్యక్షుడిగా మరోసారి ఎన్నికైన బుర్ర వెంకటేష్ గౌడ్ మండల కేంద్రానికి చెందిన బుర్ర వెంకటేష్ గౌడ్ గురువారం భాజపా చిట్యాల మండల అధ్యక్షుడుగా రెండోసారి నియమించినట్లు భాజపా పార్టీ జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు..కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ ఈటెల రాజేందర్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి, నాగపూరి రాజమౌళి గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిశిధర్ రెడ్డి, వెన్నంపల్లి పాపయ్య, కన్నం యుగదీశ్వర్, దొంగల రాజేందర్, మరియు జిల్లా మండల నాయకులకు వెంకటేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టాన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాలలో కాషాయ జెండాను ఎగురవేసేందుకు కృషి చేస్తానన్నారు.

# ఎండ తీవ్రత పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ నరనరసింహసమి**



**వర్ధన్నపేట, మే 8 (ప్రజా జ్యోతి):** ఎండ తీవ్రత పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. సన్ స్ట్రోక్ వలన కళ్ళు తిరిగి కింద పడే ప్రమాదం ఉంది. అధిక ఎండలు ఉష్ణోగ్రత వలన ఉపాధి హామీ లో పనులు చేస్తున్న ప్రజలు మధ్యాహ్నం 12 గంటల లోపు ఇంటికి చేరే విధంగా ఉపాధి హామీ ఏపీఓ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ కూలీలను అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ నరసింహ స్వామి అన్నారు. పొలాల కాడికి ,బావుల కాడికి పోయే రైతులు 12 గంటల వరకు పనులు ముగించుకొని ఇంటి వద్దకు చేరాలి, లేదా చెట్ల కింద సేద తీరాలి. మధ్యాహ్నం ప్రయాణాలు ప్రజలకు శ్రేయస్కారము కాదు అని అన్నారు. గ్లూకోస్ వాటర్ మిల్క్ , కీరదోస, ఫ్రూట్స్ జ్యూస్ లాంటి తీసుకోవడం వలన ఎండ తీవ్రత నుండి తట్టుకొని తొందరగా అలసపోకుండా ఉండడానికి తోడ్పడతాయని అన్నారు. మండల ప్రజలకు డాక్టర్లు 24/7 అందుబాటులో ఉంటున్నామన్నారు. మా వర్ధన్నపేట వేరే ఆసుపత్రి డాక్టర్ల సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూపర్డెంట్ నరసింహ స్వామి అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో సహకార సంఘాలకు పూర్తిస్థాయిలో చేయూత

**రైతులకు రుణాలు అందించడంలో పిఎసిఎస్ లే ముందుండాలి**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



**ఆత్మకూరు, మే 08 (ప్రజాజ్యోతి)::** కాంగ్రెస్ ప్రభుత్వంలో సహకార సంఘాలకు పూర్తిస్థాయిలో చేయూత అందుతుందని, రైతులకు పిఎసిఎస్ ల ద్వారా రుణాలు అందిస్తూ చేయుట అందించటంలో ప్రభుత్వం పూర్తిగా సహకారం అందిస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. గురువారం పెంచికలపేట పిఏసిఎస్ ఆధ్వర్యంలో నీరుకుల్ల గ్రామంలో రూ 90 లక్షల నిధులతో నిర్మించనున్న గోదాములకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి భూమి పూజ, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, సహకార సంఘాల ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. సన్న రకం ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇస్తుండడంతో యాసంగి సీజన్లో కూడా సన్నరకం వరి సాగు పెరిగింది అని అన్నారు. రైతులకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారమని, ఇలాంటి కీలకమైన రంగానికి సేవలందించడంలో పీఏసీఎస్‌లదే ముఖ్య పాత్ర అని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యమై ఉన్నాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార సంఘాలను చైతన్యపరిచి అనేక రకాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రైతులు పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న గోదాంలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సోద రామకృష్ణ



**పరకాల, మే 08, ప్రజా జ్యోతి:** పరకాల పట్టణంలోని 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల దేవేందర్- అమృత దంపతుల కూతురు అద్భుత-కృష్ణ ప్రసాద్ లా వివాహం ఎఫ్ జే ఫంక్షన్ హాల్ లో జరగగా ఆ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ , పట్టణ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సమన్వయ కమిటీ సభ్యులు ఏకు రాజు, పసుల రమేష్, మార్క రఘుపతి గౌడ్, బండి సదానందం గౌడ్, ఏకు రవికుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, శాంతి కుమార్, కుమార్, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యానికి నా సెల్యూట్

**-బిజెపి నాయకుడు తుమ్మల శ్రీనివాస్.**



**బయ్యారం,ప్రజా జ్యోతి,మే 8:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం మిస్సైళ్లతో మెరుపు దాడి చేస్తున్న సంగతి తెలిసిందే.ఈ అంశంపై మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల బిజెపి నాయకులు తుమ్మల శ్రీనివాస్ స్పందించారు. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్లో ఉగ్రవాద శిబిరాలపై మెరుపు దాడులు చేసిన భారత సైన్యానికి సెల్యూట్ చేస్తున్నానని తుమ్మల శ్రీనివాస్ పేర్కొన్నారు.తీవ్రవాద శిబిరాలను పూర్తిగా తుడిచిపెట్టే ప్రక్రియలో వారికి మరింత బలం చేకూరాలనీ ప్రతి ఒక్కరం భారత సైన్యానికి అండగా ఉందాం అని అన్నారు.ఈ సందర్భంగా జైహింద్ నినాదం చేశారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు



**ఎస్ఐ జి, శ్రావణ్ కుమార్ చిట్యాల( ప్రజా జ్యోతి ) మే 8,** ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ జి శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. గురువారం పత్రిక ప్రకటన ద్వారా మండలం లోని చలివాగు నుండి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న కాసాని రవి అందుకు తండా కి చెందిన ఒక ట్రాక్టర్ పై కేసు నమోదు చేశారు. ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

# సి ఈ ఐ ఆర్ ద్వారా మొబైల్స్ అందజేత



**చిట్యాల( ప్రజా జ్యోతి ) మే 8,** సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా లభించిన మొబైల్ ఫోన్లను బాధితులకు అందించారు. గురువారం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శ్రావణ్ కుమార్, ట్రైనీ ఎస్ఐ హేమ భూపాలపల్లి కి చెందిన మేడిపల్లి కుమార్, గుండ తిరుపతి, తుపాకుల రాజేందర్ ల కు చెందిన మొబైల్ పోగొట్టుకొని చిట్యాల పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేశారు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకి అందించడంలో సహాయపడిన సి ఈ ఐ ఆర్ కానిస్టేబుల్ లాల్ సింగ్ నీ ఎస్సై శ్రావణ్ కుమార్ అభినందించారు.ఈ సందర్భంగా ఎస్సై జి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఎండాకాలం నేపథ్యంలో పిల్లలకి ఈతకు వెళ్లకుండా చూడాలని,మొబైల్ ఫోన్లు ఇవ్వకూడదని మొబైల్ ఫోన్లు ఇచ్చే సమయంలో చైల్డ్ లాక్ ఆన్ చేసి ఇవ్వాలని ఆన్లైన్ గేమ్స్ డౌన్లోడ్ చేయొద్దని పిల్లల్ని తమ వ్యక్తిగత ఫొటోస్ సోషల్ మీడియాలో పెట్టకుండా చూసుకోవాలని తెలిపారు, ఆన్లైన్ బెట్టింగ్స్ కి దూరంగా ఉండాలని ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ కి కాల్ చేయాలని సూచించారు.

# అనారోగ్యంతో యువకుడు మృతి



**భీమదేవరపల్లి మే 8 ప్రజా జ్యోతి....** ముల్కనూర్ గ్రామానికి చెందిన చుంచు రాజు అనారోగ్యంతో మృతి చెందడంతో భార్య, ఇద్దరు అమ్మాయిలు అనాధలయ్యారు.మండలం లోని ములుకనూరు గ్రామానికి చెందిన సుంచు సాంబరాజు అనారోగ్యంతో మృతి చెందాడు. సాంబరాజు గత కొంతకాలంగా దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతూ గురువారం వరంగల్ లోని ఎంజీఎం ఆస్పత్రిలో మృతి చెందాడు. సాంబరాజు రోజువారీ కూలీ పనితో పాటు హమాలీ పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. కొద్దికాలం క్రితం మధుమేహం వ్యాధి రావడం, అది విషమంగా మారడంతో ఒక కాలు కూడా తీసివేశారు. ఈ నిరుపేద కుటుంబానికి చెందిన సాంబరాజుకు భార్య సమత, ఇద్దరు కూతుళ్లు అక్షిత 9, శ్రీ వర్షిణి 11 ఉన్నారు. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన కుతూర్ల దుఃఖానికి ఊరంతా శోకసంద్రమైంది. ప్రభుత్వం మృతుని కుటుంబానికి అండగా నిలవాలని కుల పెద్దలు, గ్రామస్తులు కోరారు.

# జాతీయ సమావేశంలో టీజీ క్యాబ్ చైర్మన్ మార్నెనీ

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 08, ప్రజా జ్యోతిః**
సహకార సంస్థల మధ్య భాగస్వామ్య సేవలు మరియు సహకారంపై జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డ్) ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో లోని నేషనల్ బ్యాంక్ స్టాఫ్ కాలేజీ లో నిర్వహించిన జాతీయ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు నాబార్డ్ జాతీయ చైర్మన్ కేవీ షాజీ ని మర్యాదపూర్వకంగా కలిసి సహకార సంఘాల బలోపేతంపై సంస్థాగత అభివృద్ధి కార్యక్రమాలైన పాక్స్ కంప్యూటరేజేషన్, ఎం- పాక్స్, కార్పొరేషన్ గవర్నెన్స్, టెక్నాలజీ అడాప్షన్ పై వారితో చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఎస్




సి ఓ బి చైర్మన్ కొండూరు రవీందర్ రావు, టీజీ క్యాబ్ ఎండీ వై కృష్ణా రావు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**పరకాల, మే 08, ప్రజా జ్యోతిః**
రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో తూకం జరిపించి, నిర్ణీత రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య నిర్వాహకులకు సూచించారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. నడికూడ మండలంలోని చర్లపల్లిలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, రైస్ మిల్లులకు పంపించిన ధాన్యం నిల్వల గురించి, రైతుల ఖాతాలలోకి జామ చేసిన బిల్లుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ధాన్యం తడిసిపోకుండా రైతులకు టార్పాలిన్స్ అందజేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ వంటి వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా లారీల కొరత, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని అన్నారు. గన్నీ బ్యాగులు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే మీటర్లు,



గ్రెయిన్ క్యాలిపర్లు సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏ దశలోనూ రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని నిర్వాహకులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ నారాయణ, తహసీల్దార్ నాగరాజు, ఎపిఎం రమాదేవి, ఎఇఓ నాగరాజు తదితరులు ఉన్నారు.

# ఐ ఏయువైఎస్ఏ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస వేసవి శిబిరం

**భీమదేవరపల్లి మే 8, ప్రజా జ్యోతి....**
తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వేసవి శిబిరంలో భాగంగా, ఇంటర్నేషనల్ ఓమౌజయా యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఎనిమిదో రోజు స్థానిక కొత్తకొండలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, ఎస్పి మేస్ట్రో పర్యవేక్షణలో, విద్యార్థులలో ధైర్యం, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం, మానవీయ విలువలు వంటి అంశాలపై బోధించారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన విలువైన మార్గదర్శకత్వాన్ని ,ప్రేరణను అందించడం జరిగింది.ఈ శిబిరంలో మండల విద్యాధికారిని ఎం.సునీతారాణి, సంస్థ సభ్యులు మొగిలి,వంశీ, హుస్సేన్




బాషా,క్యాంప్ ఇన్చార్జి విజయ్ కుమార్,ఇన్స్ట్రక్టర్స్ ముంజాల శ్రీకాంత్,నోముల శ్రీనివాస్, సిసింద్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేసి ప్రారంభించిన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్



**చెన్నారావుపేట మే8( ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేసి ప్రారంభించిన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రమేష్ యాదవ్ మండల కేంద్రానికి చెందిన దూపటి సరళకు కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి ముగ్గు పోశారు..ఈ సందర్భంగా నన్నెబొయిన రమేష్ యాదవ్ అర్హులైన ప్రతీ పేద వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని అన్నారు..ఈ కార్యక్రమంలోగ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్ మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ మాజీ ఎంపీటీసీ ధోని కమలమ్మ జయేందర్ రెడ్డి చేవ్వ వెంకన్న దూపటి రమేష్ కుండే పోశాలు దొంతి చేరాలు రుద్రమ చారి మంగ శ్రీను శ్యామ్ పూజారి సాయి తదితరులు పాల్గొన్నారు..

# ఇండియన్ ఆర్మీ కి సెల్యూట్

## జయహో ఆపరేషన్ సిందూర్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 08, ప్రజా జ్యోతి.**



ఇండియన్ ఆర్మీ కి సెల్యూట్ జయహో ఆపరేషన్ సిందూర్ పేరిట పహల్గామ్ ఉగ్ర దాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం చేసిన ఊహించని దాడికి దేశ వ్యాప్తంగా ప్రశంసలు దక్కుతున్నాయని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి అన్నారు. తొమ్మిది ఉగ్ర శిబిరాలు మీద 25 నిమిషాలు 24 క్షిపణులు దాడులతో సుమారు ఎనబయిమంది ఉగ్రవాదులు మరణించడం పహల్గాం మృతులకు నిజమైన నివాళి అన్నారు. మన ఆర్మీ సాహసం ధైర్యం మన గర్వాన్ని మరింత పెంచుతుందని మిమ్మల్ని చూసి దేశమంతా గర్విస్తోందని అన్నారు.దశాబ్దాలుగా సహనం.. సహనం! మితిమీరిన సహనం తో చేతులు కట్టేసిన సమస్త భారతంకి 'ఆపరేషన్ సింధూర్'తో తిరిగి భారత సమాజంలో వీరత్వాన్ని నింపిన త్రివిధ దళాధిపతులకు, వారికి వెన్నంటి నిలబడ్డ ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఈ.వి.ఎం గిడ్డంగిని తణిఖీ చేసిన కలెక్టర్ ప్రావీణ్య.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 08, ప్రజా జ్యోతిః**
.త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య గురువారం ఈ.వి.ఎం గిడ్డంగిని తణిఖీ చేసారు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపబడే పిరియాడికల్ తణిఖీ నివేదిక సందర్భంగా ఎనుమాముల మార్కెట్ ప్రాంగణంలో గల ఈ.వి.ఎం గిడ్డంగుల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు గార్డ్ హాజరు, సమయపాలన రిజిస్టర్లను కలెక్టర్ తణిఖీ చేసారు. ఈ.వి.ఎం గిడ్డంగుల వద్ద విధులు నిర్వర్తించే పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, సి.సి.టీ.వి కెమెరాల ద్వారా పరిశీలిస్తుండాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా , కలెక్టరేట్ ఎలక్షన్ సూపరింటెండెంట్ ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికై రెవెన్యూ సదస్సులు

## జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య.



**పరకాల, మే 08, ప్రజా జ్యోతిః**
భూ సమస్యలనుసత్వరమే పరిష్కరించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. భూ భారతీ రెవెన్యూ సదస్సులో భాగంగా గురువారం నడికూడ మండల కేంద్రంలో, నడికూడ మండలం చర్లపల్లి గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్ డెస్క్ తదితర వాటిని సందర్శించి, రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు. సదస్సులతో భేటీ అయ్యి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు.ఈ సదస్సులలో పరకాల ఆర్డీఓ నారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మంగీలాల్ , గృహ నిర్మాణ శాఖ అధికారి రవీందర్, తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో విమల, మండల వెరిఫికేషన్ అధికారి హారిక, ఇతర అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చెల్పూర్ లో 11కేవీ ఫీడర్ లో విద్యుత్ అంతరాయము

**గణపురం ప్రజాజ్యోతి మే 08:**

గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో శుక్రవారం 11కే వీ ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమత్తులు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం జరుగు తున్నాయి, కావున ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం జరుగును, కావున అట్టి ఫిడర్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించలని ఏఈ వెంకటరమణ కోరారు.

## బాల్ బ్యాడ్మెంటన్ వేసవి శిక్షణ పట్ల యువకుల ఆసక్తి

**35 రోజులపాటు కొనసాగనున్న శిక్షణ**



**గణపురం ప్రజాజ్యోతి మే 08:**

బాల్ బ్యాడ్మెంటన్ వేసవి శిక్షణ పట్ల యువకుల ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల క్రీడలను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా చేపట్టిన వేసవి బాల్ బ్యాడ్మెంటన్ శిక్షణ తరగతులు మండల కేంద్రంలో కొనసాగుతున్నాయిఈనెల 01 నుండి జూన్ 6 వరకు ఈ శిక్షణ తరగతులు కొనసాగనున్నాయి. జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తుండగా కోచ్ మాడిశెట్టి రవీందర్ ఆధ్వర్యంలో యువకులకు బాల్ బ్యాడ్మెంటన్ లో మెలకువలు నేర్పిస్తున్నారు. 22 మంది యువకులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల క్రీడలను భావితరాలకు అందించేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని కోచ్ మాడిశెట్టి రవీందర్ తెలిపారు. బాల్ బ్యాడ్మింటన్ శిక్షణ సందర్భంగా యువకులు ఎంతో ఆసక్తి చూపుతున్నారని అన్నారు.

## డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం

**డీఎం ఆమంచ ఇందు**



**గణపురం ప్రజాజ్యోతి మే 08:** ఈనెల 9వ తేది శుక్రవారం రోజున ఉదయం 11గం"ల నుండి మధ్యాహ్నం 12 గం"ల వరకు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు భూపాలపల్లి ఆర్టీసి డిపో మేనేజర్ ఆమంచ ఇందు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ డిపో పరిధిలోని వివిధ మండలాల ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు 9959226707 నెంబర్ కు ఫోన్ చేసి అమూల్యమైన సలహాలు, సూచనలు అందజేసి ఆర్టీసి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి



**గణపురం ప్రజాజ్యోతి మే 08:**

మండలంలోని అప్పయ్య పల్లి గ్రామానికి చెందిన ఒంటెరు భాస్కర్ కు చెందిన పాడి గేదె బుధవారం రాత్రి విద్యుత్ షాక్ తో మృతి చెందింది. ఉదయం మేత కోసం బయటకు వెళ్లిన పాడి గేదె సాయంత్రం ఇంటికి రాకపోవడంతో ఉదయం భాస్కర్ బయటకు వెళ్లి చూడగా ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తో మృతి చెంది కనిపించింది. సుమారు 70 వేల ఈరోజు చేసే గేదె మృతి చెందడంతో రైతు భాస్కర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

# మంత్రి పొన్నం జన్మదిన వేడుకలలో రక్తదాన శిబిరం

**భీమదేవరపల్లి, మే 08 ప్రజా జ్యోతి....**

రాష్ట్ర మంత్రి హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండలంలోని కాంగ్రెస్ యూత్ నాయకులు జక్కుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యువకులు హుస్నాబాద్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేశారు.హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసి పొన్నం ప్రభాకర్ పై అభిమానం చాటుకున్నారు. రక్తదానం చేసిన యువకులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కరచాలనం చేసి అభినందించారు. మంత్రి మాట్లాడుతూ..ప్రాణాపాయంలో ఉన్నవారిని కాపాడేందుకు రక్తం అవసరాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, ఇతర అనుకోని సంఘటనలలో ప్రమాదాల బారిన పడినవారిని కాపాడేందుకు ఇలా రక్తదానం చేయడం ఉపయోగపడుతుందన్నారు. సేకరించిన రక్తాన్ని రెడ్ క్రాస్





సంస్థకు అందించారు.రక్తదానం చేయడం సంతోషంగా ఉంది.పొన్నం పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయడం సంతోషంగా ఉంది. నా రక్తం ఆపదలో ఉన్న వారికి ఉపయోగపడుతుంది అంటే చాలా సంతోషం ఉందని.-కాంగ్రెస్ యూత్ నాయకులుచిటుకూరి అనిల్ అన్నారు. అదేవిధంగా కొత్తకొండలో పిడిశెట్టి కనకయ్య, యాటపోలు శ్రీనివాస్ ,పూదరి రవీందర్, చింతరాజు, కొంగుండ సమ్మయ్య, కంకల సమ్మయ్య తోపాటు కాంగ్రెస్ నాయకులు నేతృత్వంలో వేసవి శిబిరంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.

# 10 ఏళ్లలో 200 ఇండ్లు కట్టని వారు కూడా మాట్లాడడమేనా

## మండలంలో ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసిన కొత్తకొండ కాంగ్రెస్ నాయకులు**

**వీరన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొన్నం**



**భీమదేవరపల్లి మే 08 ప్రజా జ్యోతి....**

రాష్ట్రంలో అధికారంలో 10 ఏళ్లలో 200 ఇండ్లు కట్టని వారు కూడా మాట్లాడడమేనా అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండలానికి విచ్చేసిన మంత్రి పొన్నంకు కొత్తకొండ దేవస్థానంలో అర్చకులు సిబ్బంది కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం చేశారు. మంత్రి పొన్నం జన్మదిన వేడుకల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించుకున్నారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, నాయకులు పిడిశెట్టి కనకయ్య ,చంద్రశేఖర్ గుప్తా, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప తో పాటు మహిళా కాంగ్రెస్ నాయకులతోపాటు నాయకులు జన్మదిన సందర్భంగా మంత్రిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి కార్యకర్తలతో మాట్లాడుతూ2014- 23 మధ్య గత 10 సంవత్సరాల్లో హుస్నాబాద్ నియోజకవర్గానికి 1237 డబుల్ బెడ్ రూం లు అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేయగా అందులో 443 మాత్రమే ప్రజలకు అందజేశారు. 443 లో 243 అప్పటి సీఎం కెసిఆర్ దత్తత గ్రామమైన చిన్న ముల్కనూరు లో ఇల్లు కూలగొట్టబడిన వారికి కేటాయించిన ఇల్లు 200.10 ఏళ్లలో నియోజకవర్గంలోని మండలాల్లో భీమదేవరపల్లి , సైదాపూర్ , ఎల్కతుర్తి, కొహెడ, అక్కన్నపేట లో ఒక్క ఇల్లు కూడా కట్టని ప్రభుత్వం టిఆర్ఎస్ అన్నారు.హుస్నాబాద్ లో 163 ఇల్లు నిర్మించారు.20 ఇల్లు సైదాపూర్ లో నిర్మాణంలో ఉన్నాయని చెప్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంది అన్నాము.వీటిని పేదల్లో పేదలకు ఇవ్వాలని నిర్ణయించాం.వచ్చే రెండు నెలల్లో మళ్ళీ 3500 ఇందిరమ్మ ఇళు వస్తాయి.గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా ఎలాంటి అవినీతి లేకుండా పారదర్శకంగా అర్హుల ఎంపిక జరుగుతుంది.గ్రామాల్లో అర్హుల పేర్లు బోర్డుపై ప్రకటించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఈ పథకం అర్హులకు చేరాలి.అన్యాయం జరిగితే చర్యలు తప్పవు అని హెచ్చరించారు.ఇళ్ల ఎంపిక వల్ల స్థానిక సంస్థల ఎన్నికల్లో మనకు ఉపయోగపడాలి.హుస్నాబాద్ నియోజకవర్గంలో భూ భారతి మోడల్ గా అక్కన్నపేట మండలం ఎంపిక అయింది.సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది,సిద్దిపేట జిల్లాలో కొత్తగా 46 వేల మందికి రేషన్ ద్వారా సన్న బియ్యం



వచ్చాయి,ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్న అన్ని హామీలు అమలు చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కర్ర కంటి మంజులారెడ్డి, బొమ్మ శ్రీరాం చక్రవర్తి, కేతిరి లక్ష్మారెడ్డి, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, యాటపోలు రాజమణి శ్రీనివాస్, కంకల సమ్మయ్య , పూదరి రవీందర్,చింత రాజు,కొంగుండ సమ్మయ్య,సిద్ధమల్ల వెంకటేష్ ,రాజమౌళి,భీమ్ రెడ్డి, గజ్జల రమేష్, గజ్జల సురేష్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్, కొత్త వాసుదేవరెడ్డి, నగరబోయిన నాగరాజు, మాడుగుల ఎజ్రా ,శ్రీపతి సంపత్, మాడుగుల సంపత్, కన్నెబోయిన కుమారస్వామి, మాడుగుల ప్రెస్ కొమురయ్య,నరేందర్ గౌడ్, మార్పాటి శ్రీనివాస్ రెడ్డి, పచ్చునూరు కరుణాకర్,రాజు, షెడ్రిక్, వరుణ్, శ్రావణ్, గుడికందుల రాజు,పొన్నాల మురళి, పెద్ద బోయిన హరికృష్ణ, బొల్లంపల్లి సంజీవ్,బోల్లంపల్లి ప్రకాష్, సట్ల మధు, రంగు మగదీష్, మాద్దుల అమర్, బొల్లంపల్లి రంజిత్ , మహిళా కాంగ్రెస్ నాయకురాలు రెంటాల అన్నపూర్ణ, మంజులతదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారులు యథేచ్ఛగా హరితహారం చెట్ల నరికివేత

**పర్వతగిరి, మే 08 (ప్రజాజ్యోతి):**



పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి సంరక్షించాలని ప్రభుత్వాలు చెప్తుంటే..విద్యుత్ అధికారులు మాత్రం విద్యుత్ తీగల కు చెట్లు అడ్డంగా ఉన్నాయంటూ వాటిని విచక్షణారహితంగా కొట్టివేస్తున్నారు. పర్వతగిరి మండలం కల్లెడ కొత్త బ్రిడ్జి దాటి ముందుకెళ్లాక రావురు కు వెళ్లేరహదారిలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు ఏపుగా పెరిగి పెద్దయ్యాయి. ప్రస్తుతం చెట్లు పెరిగి పెద్దవి కావడంతో విద్యుత్ తీగలకు చెట్లు అడ్డొస్తున్నాయంటూ విద్యుత్ అధికారులు మండల పరిషత్ అధికారులకు, గ్రామపంచాయతీ అధికారులకు, ఫారెస్ట్ అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సుమారుగా 50 చెట్లకు పైగా విచక్షణారహితంగా కర్ర కోత మిషన్ తెచ్చి మొదటికే కోసేశారు . ఈ రహదారి వెంట వెళ్లే ప్రయాణికులు ప్రజలు చెట్లను నరికి వేయడంపై విమర్శలు చేస్తున్నారు. **ఎంపిడిఓ శంకర్ నాయక్ వివరణ:**ఈ విషయాన్ని విలేకరులు ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లగా చెట్లను తొలగించడం నేరమేనని, విద్యుత్ అధికారులు తమకు ఎలాంటి సమాచారం కూడా ఇవ్వలేదని తెలిపారు. తీగలకు అడ్డంగా ఉన్న కొమ్మలను మాత్రమే తొలగించి ఉంటే బాగుండేదని అన్నారు. **ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ దేవర రమేష్ వివరణ:**మండలంలోని వివిధ గ్రామాలలో విద్యుత్ అధికారులు చెట్లను మొదటికే నరికేస్తున్న విషయమై వర్ధన్నపేట ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ దేవర రమేష్ ను వివరణ కోరగా మా సెక్షన్ నుండి ఎవరు అనుమతి పొందలేదని, విద్యుత్తు అధికారులు మాత్రం కొమ్మలు కొట్టుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ నిధులతో పెట్టి పెంచిన చెట్లని, వాటిని కొట్టే అధికారం ఎవరికి లేదని, అవసరం ఉన్నవారు ముందస్తు అనుమతి తీసుకొని కొట్టుకోవాలని తెలిపారు. అనుమతి లేకుండా ఎవరైనా చెట్లను నరికినచో చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.

## పోలీసులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 8 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ సౌజన్యంతో పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల, ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఎస్పీ ప్రత్యేక చొరవతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 650 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, పోలీసుల కుటుంబ సభ్యులకు కార్డియాలజీ, ఆర్థోపెడిక్, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆప్తమాలజీ, మరియు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి, ఉచితంగా మందులు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, అప్పుడే విధులు సమర్థంగా నిర్వహించగలరన్నారు. పోలీసులు రాత్రింబవళ్లు పని చేయడంతో పాటు, ప్రతి రోజు ఎన్నో ఆటంకాలు ఎదుర్కొంటూ అధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. పోలీసులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, వైద్యుల సలహాలను పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. పోలీసు అధికారులకు, సిబ్బందికి వారి కుటు%శీ%బ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించిన యశోద హాస్పిటల్ వైద్యులకు, యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్ భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, సీఐలు, నరేష్ కుమార్, మల్లేశ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రత్నం నగేష్ శ్రీకాంత్, కిరణ్, యశోద డాక్టర్లు మాజిద్, లోకేశ్వరి, శ్రావ్య సింధు, నవీన్, లిఖిషా, సాయి దుర్గా జిల్లా పరిధిలోని ఎస్ఐలు, పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రంగశాయిపేటలో 'ఒకే దేశం - ఒకే ఎన్నిక' పై సమావేశం

**వరంగల్ సిటీ, మే 08 (ప్రజాజ్యోతి):**




వన్ నేషన్ - వన్ ఎలక్షన్ (జమిలీ ఎన్నికలు) అంశంపై నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో జమిలి ఎన్నికల జిల్లా కో కన్వీనర శేర్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఒకే దేశం, ఒకే ఎన్నికలు అనేది భారతదేశ ఎన్నికల వ్యవస్థలో ప్రతిపాదిత సంస్కరణ అంశం. దేశవ్యాప్తంగా ఏడాది పొడుగునా ఎన్నికలు జరగకుండా ఏకకాలంలో పార్లమెంట్, అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు నిర్వహించాలనేది ఆలోచన. దీనివల్ల దేశంలో ఖర్చులు మరియు రవాణా సవాళ్లను తగ్గించగలవు. అలాగే ప్రభుత్వాలు పాలనపై ఎక్కువ దృష్టి పెట్టవచ్చు అని అన్నారు. అనంతరం కర్నె రవీందర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం అనంతరం 3 పర్యాయాలు జమిలీ ఎన్నికలు జరిగినప్పటికీ ఇందిరా గాంధీ స్వార్థ రాజకీయాల వల్ల, ఆ పద్ధతికి స్వస్తి చెప్పాల్సి వచ్చింది. దీని వల్ల ప్రజాధనం ఎంతో వృధా అవుతుంది. దేశంలో నైనా - రాష్ట్రాలలో నైనా ఎన్నికలు అభివృద్ధికి ఆటంకంలా మారకూడదనే ఉద్దేశంతో దేశంలో మళ్ళీ జమిలీ ఎన్నికల పద్ధతికి త్వరలో బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లుకు అన్ని పార్టీలు రాజకీయాలకు అతీతంగా మద్దతు తెలపాలని కోరుకుంటున్నని అన్నారు. ఈ సందర్భంగా వన్ నేషన్- వన్ ఎలక్షన్ జిల్లా కో కన్వీనర్ శేర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఒకేసారి ఎన్నికలు అనగా స్థానిక సంస్థల నుండి మొదలుకొని పార్లమెంట్ ఎన్నికల వరకు ఒకేసారి జరిగినట్లయితే ప్రజలకు చాలా ఆర్థిక బలం పెరుగుతుందని మరియు కాలం వృధా కాకుండా అభివృద్ధి వైపు దృష్టి పెట్టే అవకాశాలు ఉంటాయని, ఎప్పటికీ ఎన్నికలు జరిగినట్లయితే ఎలక్షన్ కోడ్ లతో అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు సంఘం రంగశాయిపేట బి - యూనిట్ అధ్యక్షులు పాకాల చంద్రశేఖర్ రావు, రిటైర్డ్ ఉద్యోగులు సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ గోధుమల కొమురయ్య విద్యావేత్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మే 20న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**-రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా సదస్సు**

**- రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్**

**-సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాదవి**

**నర్సంపేట,మే8,ప్రజాజ్యోతి:**



మే 20 తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు నర్సంపేటలో గ్రీన్ రిసార్ట్స్ లో జిల్లా సదస్సు వ్యవసాయ, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నమిల్ల స్వామి సిఐటి జిల్లా అధ్యక్షులు మాలోత్ సాగర్ తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాదవి మాట్లాడుతూ.మే 20 నా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల రైతు కార్మిక వ్యవసాయ కార్మిక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఈ సమ్మెకు పిలుపునిచ్చాయి. కేంద్రంలోని బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం నిసిగ్గుగా ప్రజా వ్యతిరేకమైన విధానాలను అవలంబిస్తున్నది ప్రజలను మతముసుగులో ముంచి ప్రజలపై అధిక బారాలు మోపుతున్నదని విమర్శించారు. కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాచి పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడలను తీసుకొచ్చిందని వెంటనే లేబర్ కోడులను విరమించుకోవాలని లేనిచో ప్రభుత్వము ప్రజా అగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా వ్యవసాయం ఈరోజు దేశంలో తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని నేడు యువత నష్టాల్లో ఉన్న వ్యవసాయం చేయడానికి ముందుకు రావడంలేదని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చి వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర చట్టం పార్లమెంట్లో చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామీణ పేదలను ఎంతో కొంత ఆదుకుంటున్నా ఉపాధి హామీ చట్టానికి రోజురోజుకు నిధులు కోత పెడుతూ పని దినాలు తగ్గిస్తున్నదని దీనివలన గ్రామీణ పేదల ఆదాయాలలో కోతపడుతుందని అన్నారు. అందువలన ఈ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేస్తున్న మే 20 సార్వత్రిక సమ్మెను పారిశ్రామిక కార్మికులు అసంఘటిత కార్మికులు రైతాంగము వ్యవసాయ కూలీలు సమస్త పేద ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ప్రజాసంఘాల జిల్లా నాయకులు కొరబోయిన కుమారస్వామి, ముంజాల సాయిలు హన్మకొండ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన హేమాచలుని బ్రహ్మోత్సవాలు

**.మంగపేట, మే 08 ప్రజాజ్యోతి:**



మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రధాన అర్చకులు అమరవాది మురళీ కృష్ణమాచార్యుల శిశ్య బృందం ఆధ్వర్యంలో విష్వక్సేన పూజ, భగవత్ పుణ్య హవచనం, రక్షాబంధనం, ఋత్విక్ వరణం, ఉత్సవాంగ స్నపనం, మృత్యంగ్రహణం, ఆల్వార్తిరుమంజనం, సాయంత్రం 06:00గంటలకు అంకురార్పణ కార్యక్రమాలు ఆగమశాస్త్ర ప్రకారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. మొదటి రోజు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం స్వామి వారి ఆలయ సమీపంలోని చింతామణి జలధార, ఎద్దుముక్కు ప్రాంతాలను సందర్శించారు. బ్రహ్మోత్సవాలకు లక్షల సంఖ్యలో తరలివచ్చే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈఓ సత్యనారాయణ తెలిపారు. జాతరలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ములుగు జిల్లా ఎస్పీ శబరీశ్, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ పర్యవేక్షణలో మంగపేట పోలీస్ ఆద్వర్యంలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

**అందుబాటులో ఆర్టీసీ సేవలు:**బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రారంభించారు. గురువారం నుంచి 10 వరకు ఏటూరునాగారం నుంచి మల్లూరు దేవస్థానానికి ప్రతి 40 నిమిషాలకు ఒక బస్సు ఉంటుందని కల్యాణం జరిగే రోజు, నాగవెల్లి జరిగే రోజు బస్సుల సంఖ్యను పెంచి ప్రతి 20 నిమిషాలకొకటి ఉండేలా ఆర్టీసీ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఏర్పడిన ఉత్సవ కమిటీ సభ్యులు మరియు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్ మే 8 (ప్రజా జ్యోతి):** బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ 58వ. పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం సుల్తానాబాద్ గౌడ సంఘం ఆధ్వ ర్యంలో స్థానిక ఎల్లమ్మ గుడి వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎన్ ఎస్ యు ఐ నాయకుడి నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగాడని, కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం పార్ల మెంట్లో ప్రాణాలకు తెగించి కొట్లా డిన గొప్ప నాయకుడని అని కొనియాడారు.నాడు ఆంధ్ర నాయకులు పెప్పర్స్ స్ప్రే దాడి చేసినా కూడా తెలంగాణ రాష్ట్ర కోసం తెలంగాణ ఎంపీల అందరిని ఒక తాటిపై తీసుకొచ్చి సోనియా గాంధీని, ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ ను మెప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు పోన్నం ప్రభాకర్ అని అన్నారు.ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గా ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని ఉద్యోగులకు విద్యార్థు లకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రిని మెప్పించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించారని పేర్కొన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యా లతో ఎప్పుడూ చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం సత్యనారాయణ గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, గడ్డం అంజయ్య గౌడ్, అంతటి లచ్చయ్య గౌడ్, అంతటి సాగర్ గౌడ్, పోడేటి వెంకటేష్ గౌడ్, కొయ్యడ ఎల్లయ్య గౌడ్, శ్రీకాంత్ గౌడ్, పొన్నం మధుకర్ గౌడ్, అంతటి రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పరిరక్షణ కోసమే సమ్మె సింగరేణి జేఏసీ సంఘాల నాయకులు

**గోదావరిఖని , మే 8 (ప్రజా జ్యోతి):** సింగరేణిలో కొత్త గనులు,సంస్థ పరిరక్షణ,4లేబర్ కోడ్ ల రద్దు చేయాలని,కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న ఒక రోజు టోకెన్ సమ్మె తలపెట్టినట్లు సింగరేణి జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) నాయకులు పిలుపునిచ్చారు.గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఏఐటియుసి, ఐఎన్టీయుసి,సిఐటియు,టిబిజికేఎస్ సంఘాల నాయకులు కొరిమి రాజ్ కుమార్,దేవులపల్లి రాజేందర్,తుమ్మల రాజిరెడ్డి,మాదాసు రామమూర్తి మాట్లాడారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి,4లేబర్ కోడ్ లుగా మార్చి పరిశ్రమల యాజమాన్యాలకు అనుకూలంగా,ప్రభుత్వ,ప్రైవేటు పరిశ్రమలలో పని చేస్తున్న సంఘటిత,అసంఘటిత కార్మికులకు తీవ్ర నష్టం చేసే విధానాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు చేపట్టిన టోకెన్ సమ్మె కు పిలుపు నిచ్చాయన్నారు.దీనిలో భాగంగా సింగరేణిలో కూడా ఈ టోకెన్ సమ్మెను తలపెట్టినట్లు తెలిపారు.సింగరేణి మనుగడ సాధించాలంటే కొత్త గనులు రావాలని,దేశవ్యాప్తంగా కోట్లాదిమంది మంది కార్మికులు ఈ సా ఎా ం మ లా



పాల్గొనున్నట్లు,సమ్మె విజయవంతం చేసి బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని వారు ధీమా వ్యక్తం చేశారు.సమ్మె లో సింగరేణికి చెందిన డిమాండ్ లను పరిష్కరించాలని సంస్థ సి అండ్ ఎండి కి సమ్మె నోటీసు అందజేశామన్నారు.4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కొత్త గనులు కేటాయించాలని,సింగరేణి కార్మికులకు సొంత ఇంటిపథకం అమలు చేయాలని,అలవెన్సుల పై ఆదాయపు పన్ను ను యాజమాన్యమే చెల్లించాలని,కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాల అమలు చేయాలని తదితర డిమాండ్ లను సమ్మె నోటీసులు చేర్చామన్నారు.20న జరిగే దేశ వ్యాప్త సమ్మెను సింగరేణిలో కార్మిక వర్గం పాల్గొని ఒక రోజు టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు.విలేఖరుల ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎల్ ప్రకాష్,మడ్డి ఎల్లా గౌడ్,కవ్వంపల్లి స్వామి,జిగురు రవిందర్,ఎంఎ గౌస్,బి.అన్నారావు,సయ్యద్ సోహేల్,సిఐటియు నాయకులు మెండె శ్రీనివాస్,నరహరి,సారయ్య,టిబిజికేఎస్ నాయకులు వడ్డెపెల్లి శంకర్,పి.శ్రీనివాస్ నాయకులు ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ సుజాత పై సీపీకి బీజేపీ శ్రేణుల ఫిర్యాదు

**-ఆపరేషన్ సింధూర్ ను ఎగతాళి చేస్తూ పోస్టు-ప్రొఫెసర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**కరీంనగర్ క్రైం,మే 08 ,ప్రజాజ్యోతి:** దేశాన్ని,సైనికుల సాహసాన్ని కించపరుస్తూ ఏగతాళి చేసేలా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేసిన శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గురువారం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బిజెపి శ్రేణులతో కలిసి కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు,ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడిలో 26 మందిని పొట్టన పెట్టుకున్న టెర్రరిస్టులకు గట్టిగా బుద్ధి చెప్పేందుకు భారత సైన్యం అత్యంత సాహసోపేతంగా ఆపరేషన్ సింధూర్ పేరిట దాయాది దేశంలోని ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేస్తే, దానిని తప్పుబట్టేవిధంగా ప్రొఫెసర్ సుజాత వ్యవహరించడం దుర్మార్గమని ఇది ముమ్మాటికి దేశద్రోహమేనన్నారు.ఆపరేషన్ సింధూర్ చేపట్టిన భారత సైన్యాన్ని అభినందిస్తూ కులమతాలకు అతీతంగా భారతీయులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తుంటే కొందరు జీర్ణించుకోలేక సోషల్ మీడియాలో పిచ్చి పిచ్చి కామెంట్లు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు.రాష్ట్ర విద్యాకమిషన్ సభ్యురాలైన సుజాత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధి చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అంతే కాకుండా తక్షణమే ఆమెను సస్పెండ్ చేసి,రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ,లేకుంటే భారత సైనిక శౌర్యపరాక్రమాలను కించపరిచేందుకు అర్బన్ నక్సలైట్లకు అనుమతిచ్చినట్టే అవుతుందని పే ర్కొ న్నా ర ు . టె ర్ర రి న్ట ల ం మారణాయుధాలతో మనపై దాడి చేస్తుంటే, ఇలాంటి అర్బన్ నక్సలైట్లు ఆయుధాలు వాడకుండానే అంతకన్నా ఎక్కువే దేశంపై,దేశ సమగ్రతపై దాడి చేస్తున్నారని ఇలాంటి దేశద్రోహ చర్యలకు పాల్పడే అర్బన్ నక్సలైట్లను కాంగ్రెస్ పార్టీ దూరం పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలే కాంగ్రెస్ పార్టీని దూరం పెట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ వార్త విని పహల్గాం ఉగ్రదాడి బాధిత కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేసే దిశగా భారత సైన్యం చేపట్టే ప్రతి చర్యకు ప్రజలు అండగా నిలవాల్సిన సమయంలో, సైనికుల మనోస్థైర్యం దెబ్బతినేలా వ్యవహరించడం ఎంత మాత్రం క్షమార్హం కాదన్నారు.పోలీస్ కమిషనర్ ని కలిసిన వారిలో మాజీ మేయర్ సునీల్ రావు,మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు , మాజీ డిప్యూటీ మేయర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు,మాజీ ఎంపీపీ వాసాల రమేష్,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్, నాయకులు లడ్డు ముందడ, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాషాడ నక్షత్రం లో అయ్యప్ప కి అభిషేకాలు

**దాత పబ్బ శ్రీనివాస్ సుజన**



**నర్సంపేట, ప్రజాజ్యోతి:** నర్సంపేట పట్టణం యందు శ్రీ శ్రీ ధర్మసస్ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్త ఆధ్వర్యంలో ఉత్తరాషాడ నక్షత్రం పురస్కరించుకొని అయ్యప్ప కి ఘనంగా అభిషేకం అన్నదానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ తొలిసారిగా 2025 సంవత్సరంలో ఐదవ మాసం ఉత్తరాషాడ నక్షత్రం అయ్యప్ప జన్మ నక్షత్రం గా భావించుకొని భక్తులు కుటుంబ సమేతంగా 11 వేల రూపాయల ఖర్చుతో అభిషేకంలో పాల్గొనడం చాలా ఆనందకరంగా భావిస్తూ దాత తమ గోత్రనామాలచే అర్చనలో భాగంగా ఆలయం నుండి నూతన వస్త్రాలు స్వీకరించి పంచలోహ విగ్రహాన్ని శిరస్సుపై ధరించి భక్తులు కరచాల ధ్వనుల శరణు ఘోష నాట్యంతో స్వామిని అధిష్టానం చేయగా పంచామృతం వివిధ రకాల పండ్లు చక్కెర ఆవు పాలు తేనె బెల్లం లతో అభిషేకం చేయగా పసుపు కుంకుమ చందనం విభూది లచే అభిషేకం చేస్తూ నూతన వస్త్రంతో పుష్పాలు అలంకరణ చేయగా 18 జ్యోతులతో స్వామివారికి నైవేద్యం స్వీకరింప చేయగా భక్తులు అన్నదానంలో పాల్గొనడం జరిగింది.అని తెలుపుచూ ఆలయంలో భక్తులు స్త్రీపురుష లకి ప్రత్యేక మరుగుదొడ్డి స్నానపు వసతులు ప్రతికూల సౌకర్యాలతో భక్తులు వినియోగించుకొని శుభ్రత పరిశుభ్రత తో మానవసేవే మాధవసేవగా అన్ని దానాల కన్నా గొప్ప అన్నదానంతో ఆలయం సదా మీకు సేవలో ఉందంటూ ప్రతి మాసము ఉత్తరాషాడ నక్షత్రం రోజు అయ్యప్ప కి అభిషేకంలో ప్రతి భక్తులు కుటుంబం బంధుమిత్రులతో పాల్గొని, ఆలయ అభివృద్ధిలో పాల్గొనాలని కోరారు,ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు పడిపూజ దాత పబ్బా శ్రీనివాస్ సుజన శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, సైఫా సురేష్ చింతల కమలాకర్ రెడ్డి దొడ్డ రవీందర్ గుప్తా శ్రీరాం ఈశ్వరయ్య గుప్తా బండారుపల్లి చెంచారావు, చెకిలం కృష్ణమూర్తి, పాలకుర్తి శ్రీనివాస్,దొడ్డ వేణు మనోహర్ మల్యాల రాజు ప్రవీణ్ సాత్విక్ కార్తికేయ లక్ష్మీనారాయణ సాంబలక్ష్మి ప్రతాపని శ్రీకాంత్ జిజ్జుల సాగర్ భూపతి లక్ష్మీనారాయణ భూపతి రాజశేఖర్ శింగిరకొండ వేణుగోపాల్ ఆలయ అర్చకులు గురుస్వాములు కమిటీ బృందం గందె సంజీవరావు బొట్ల నాగరాజు తివారి ఫ్రాన్స్ శివ అంకిత్ భజన మండలి కళ్యాణ రాముడు బృందం గుమస్తా దేశి రాము భక్తులు నర్సంపేట కమలాపురం దుగ్గొండి చలపర్తి లక్కినపల్లి మరియు ఇతర గ్రామాల ఆంజనేయ స్వామి మాలదార స్వాములు పలు గ్రామాల భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్రి రైస్ ఔట్రిచ్ అవగాహన సదస్సు

**సుల్తానాబాద్ మే 8 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో గురువారం రోజున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీనియర్ బ్యాంకు మేనేజర్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో అగ్రి రైస్ ఔట్రీచ్ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, ఏజీఎం సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ రుణాలు, స్వయం సహాయక సంఘాల రుణాల విధివిధానాల ప్రాముఖ్యత గురించి యూనియన్ బ్యాంక్ అందిస్తున్న సేవల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి సుల్తానాబాద్ రైస్ మిల్ యజమాన్యంతో పాటు మహిళా సంఘం గ్రూప్ సభ్యులు అలాగే సుల్తానాబాద్ యూనియన్ బ్యాంక్ సిబ్బంది తో పాటు పలువురు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితునికి నానేస్తం ఆర్థిక సహాయం

**సుల్తానాబాద్ మే 8 (ప్రజా జ్యోతి):**

ఎలిగేడు మండలం శివ పల్లి గ్రామానికి చెందిన తాంద్ర భూమయ్య గొంతు క్యాన్సర్ తో బాధపడుతుండగా గురువారం నా నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ.6వేల ఆర్థిక సహాయం అందజేశారు. గత ఏడాదిన్నర కాలంగా భూమయ్య గొంతు క్యాన్సర్ తో బాధపడుతూ చికిత్స కోసం ఆసుపత్రిలో రూ.3 లక్షల వరకు ఖర్చు చేసి అప్పుల పాలైనట్లు బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేశారు. భూమయ్యకు భార్య కౌసల్య తో పాటు పెళ్లీడుకు వచ్చిన ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.